

# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్

# REAL CHRISTIAN FAMILY

RNI - APTEL/2013/48347

EDITOR: S. NAGESWARAO (Jeevan)

Email : rcf2011mnm@gmail.com

Beside Latha Hospital, C/o Heaven Way Bible House, Old Gajuwaka ,Visakhapatnam-26, A.P. Cell:9396235152

Published from VISAKHAPATNAM | సంపుటి : 3 | సంచిక : 02 | ఎడిటర్ : ఎస్. నాగేశ్వరరావు(జీవన్) | 2015 ఫిబ్రవరి | పేజీలు : 8 | ₹ : 10/-


## ఆర్.సి.ఎఫ్ పాఠకులకు
### 4వ వార్షికోత్సవ బహుమతులు

పరిశుద్ధ గ్రంథములో 'A' నుండి 'Z' వరకు గల **మనుష్యుల పేర్లను** సమకూర్చి వ్రాసి పంపించండి. అలా ఎక్కువ వ్రాసిన ముగ్గురికి బహుమతులు.

ఉదా : A : Avva, Adam B : Bilamu, Balaku....

**ప్రథమ బహుమతి : రూ॥ 1,111 /-**
**ద్వితీయ బహుమతి : రూ॥ 777 /-**
**తృతీయ బహుమతి : రూ॥ 555 /-**

గమనిక : ఫిబ్రవరి 28వ తేది లోపు మీ ఫోటోతో సహా పంపిస్తే, బహుమతితో పాటు మార్చి నెలలో కలర్ పేజీలో ఈస్టర్ శుభాకాంక్షలతో ముద్రిస్తాము. ఈ పత్రిక మీకు ఉచితముగా 1 సం॥ పంపిస్తాము.

**మార్చి నెలలో ఈ పత్రిక 4వ వార్షికోత్సము సందర్భంగా ఆర్.సి.ఎఫ్ పాఠకులకు ఈ అవకాశమును కల్పిస్తున్నాము.**

## ఇంతలోనే... ఢిల్లీలో మరో చర్చిపై దౌర్జన్యం

**దక్షిణ ఢిల్లీ, న్యూస్‌లింక్ :-** అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఢిల్లీలో మరో చర్చి విధ్వంసానికి గురైంది. దక్షిణ ఢిల్లీలోని వసంత్‌కుంజ్‌లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్సా చర్చిలోకి ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో గుర్తుతెలియని దుండగులు చొరబడి విధ్వంసం సృష్టించారు. నగరంలో గత నవంబర్ నుంచి చర్చీలపై ఇలాంటి దాడి జరగడం ఇది ఐదోసారి. దుండగులు ఆల్ఫోన్సా చర్చి ప్రధాన ద్వారాన్ని బద్దలు కొట్టి లోనికి వెళ్లారని, పలు వస్తువులను ధ్వంసం చేశారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై చోరీ కేసు నమోదు చేశామన్నారు. చర్చి సమీపంలోని సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే ఇది విద్వేషపూరిత దాడి అని క్రైస్తవులు మండిపడు తున్నారు. ఢిల్లీలో కొన్ని నెలలుగా ఇలాంటి ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయని, ఇది తమ చర్చిని అపవిత్రం చేయడానికి జరిపిన దాడి అని ఆల్ఫోన్సా చర్చి మతాధికారి ఫాదర్ విన్సెంట్ సాల్వతోర్ ఆరోపించారు. దిల్షాద్ గార్డెన్, వికాస్‌పురి, జసోల్లాలో ఇలాంటి దాడులు జరిగాయన్నారు. కాగా, తాజా ఉదంతంపై నివేదిక అందజేయాలని కేంద్ర హోం శాఖ ఢిల్లీ పోలీసులకు ఆదేశించింది. నగరంలోని మతస్థలాల భద్రతకు ఏ చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని, గత ఆరునెలల్లో ఇలాంటి దాడుల్లో చేసిన అరెస్టులు, ఇతర వివరాలు కూడా తెలియజేయాలన్నారు. మతస్థలాలకు, ముఖ్యంగా మైనారిటీల ప్రార్థనా మందిరాల సమీపంలో అదనపు భద్రతా సిబ్బందిని నియమించి భద్రత పెంచాలని ఆదేశించారు. గత కొంత కాలంగా జరుగుచున్న ఈ భయంకర పరిస్థితులు ఇకపై జరుగకుండునట్లు ప్రార్థించటం పాఠకా ఇది నీ భాధ్యత.

-- ౦౦ --





## 3 నుండి 4 లోనికి

**విశాఖ, న్యూస్‌లింక్ :-** దేవుని మహా కృపను బట్టి గత 3 సంవత్సరములుగా ఈ పత్రిక దేవుని మహిమకరముగాను, అనేక కుటుంబాలకు ఆశీర్వాద కరముగాను, యౌవ్వనులకు, చిన్నారులకు, సేవకులకు మరియు క్రైస్తవ సమాజమంతటికి ఎంతో దీవెనకరముగా నడిపించబడింది. దానికి గల కారణం దేవుని కృప, మీ అందరి ప్రార్థన. అలాగే 3 సంవత్సరముల మైళ్ళు రాయిని దాటి 4వ సంవత్సరములోనికి అడుగు పెట్టుటకు సిద్ధమౌతుంది. గత 3 సం॥లో మీరు ఈ పత్రిక ద్వారా పొందిన మేలులు గాని, ఆశీర్వాదములు గాని లేదా మీ అభిప్రాయములు మాకు తెలిపినచో అవి పాఠకులకు ప్రోత్సాహకరముగా ఉండు నిమిత్తము మన పత్రిక నందు వాటిని ముద్రిస్తాము.

### ఈ నెల పుట్టినరోజు, పెండ్లిరోజు జరుపుకుంటున్న వారికి ఈ నెల వాగ్ధానం

**ఇదిగో నా దూత.... నీ మార్గము సిద్ధపర్చును**

- మార్కు 1 : 2

## పాఠకులకు ప్రకటన

ప్రభువు నందు ప్రియమైన **రియల్ క్రిష్టియన్ ఫ్యామిలి** పాఠకులకు వ్రాయునది ఏమనగా...

అయ్యా! "రియల్ క్రిష్టియన్ ఫ్యామిలి" అనే మంత్లీ న్యూస్ పేపర్‌ను మీకు చాలాకాలము నుంచి పంపిస్తున్నాము. మీరు పొందుకుంటున్న ఈ పత్రికపై మీ అభిప్రాయమును (బాగుంది/ బాగోలేదు / ఆశీర్వాదకరముగా ఉంది, లేదు అనే స్వంత అభిప్రాయమును) మాకు తెలియజేయండి. మేము కూడా సంతోషిస్తాము.

అయితే ఒక నెల పత్రిక ముద్రించుట వెనుక ఎంతో వ్యయ ప్రయాసలు దాగియున్నవి. రాత్రనక, పగలనక కష్టించి, ప్రార్థించి, ఆర్టికల్స్ సిద్ధపరచి, న్యూస్‌ను సమకూర్చి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పత్రిక సిద్ధపరచడం ఒక వంతు అయితే దానిని ప్రింట్ చేయుటకు వేలాది రూపాయల ఖర్చు చేస్తున్నాము.

ఎందుకు ఇదంతా వ్రాసామంటే దయతో మీరు మా ప్రయాసను గుర్తించి ప్రోత్సహిస్తారని, అది కూడా జాలితో కాదు మీరు పత్రికను పొందుకుంటున్నారు కాని దానికి మూల్యం చెల్లించడం లేదు. కాబట్టి ఇకనుంచైనా దయచేసి రెన్యూవల్ చేసుకొని పత్రికాభివృద్ధికై మీ ప్రోత్సాహాన్ని అందించగలరనేదే మా విన్నపము.

**గమనిక :** ఈ లేఖ అందిన వెంటనే

- **మీకు ఈ పత్రిక అవసరము లేదనుకుంటే ఆ విషయాన్ని మాకు తెలపండి చాలు ఆపేస్తాం.**

- మీకు ఒకటికి మించి పత్రికలు వస్తున్నా, అడ్రస్సు మారినా / మార్పులున్నా దయతో మాకు తెలుపండి.
- మీకు ఈ పత్రిక కావలసినచో మీరు **సంవత్సరానికి గాను కేవలము రూ. 200/-** లు డొనేషన్‌గా పంపించండి చాలు.

మీకు ఈ పత్రిక సంవత్సరమంతా పోస్టల్ ద్వారా పంపిస్తాము. దయతో ప్రార్థించండి. మాతో సహకరించండి.

**గమనిక : మీలో కొందరు ప్రకటనదారులు మీ ప్రకటనలు ప్రకటింపజేసుకున్నారు, గాని దానికి చెల్లించాల్సిన మూల్యం చెల్లించలేదు. దయతో చెల్లించి జె.సి.హోమ్ లో గల పిల్లల పోషణకు, విద్యకు సహకరించగలరని విన్నవిస్తున్నాము.**

OUR ADDRESS : **REAL CHRISTIAN FAMILY**

HEAD OFFICE : # 8-11-23, Beside Latha Hospital, Old Gajuwaka.
BRANCH OFFICE: PO.Box No:1130, Malkapuram, Visakhapatnam -11.

**గమనిక: మీరిచ్చే రూ॥ 200/- పేపర్ ఖర్చు పోగా మిగిలింది జె.సి.హోమ్ లో అనాథ పిల్లల విద్య మరియు పోషణకు ఖర్చు చేయబడుతుందని గమనించగలరు.**

**ఆన్‌లైన్ ద్వారా మీ డొనేషన్‌ను ఈ అకౌంట్ నెంబర్‌కు పంపించవచ్చు (లేదా) దగ్గరివారైతే స్వయాన అందించవచ్చు.**

ఇంకా మీకు వీలు కాకుంటే మాకు ఫోన్ చేస్తే మేమే మీ దగ్గరకు వచ్చి కలక్ట్ చేసుకుంటాము.

Account Name : S. NAGESWARA RAO,
Account Number : **30612852471**,
Branch : S.B.I., B.H.P.V. Branch, Visakhapatnam.

### లోపలి పేజీల్లో...

VIBGYOR - 2లో

ఇల్లాలువేనా? 4 లో...

సెయింట్ ఆగస్టీన్ - 5లో

పరిశుద్ధ గ్రంథములో ప్రత్యేక లక్షణములు కలిగిన మనుష్యులు ! - 6లో

### వచ్చే సంచికలో...

వార్షికోత్సవ విశేషాలు

## మచిలీపట్టణ పరిసర ప్రాంత ప్రజలకు గొప్ప శుభవార్త

**మచిలీపట్టణం, న్యూస్‌లింక్ :-** మచిలీపట్టణ పరిసర ప్రాంత ప్రజలకు గొప్ప శుభవార్త - అదేమనగా, అత్యంత సులువుగా, త్వరగా చెడిపోతూ, నాశనానికి జోగిపోతూ, నిత్య నరకాగ్నికి అతి సమీపముగా నున్న లక్షలాది మంది ప్రజలను నిత్య నరకాగ్ని నుండి తప్పించి రక్షణను అందించి, నిత్యరాజ్యమునకు చేర్చుటకు, ఎంతో భారముతో పురిటినొప్పులతో పుట్టుకొస్తున్నదే ఈ "GRACE GOSPEL T.V.CHANNEL"

అతి త్వరలో ప్రారంభము కానున్న ఈ ఛానల్ ద్వారా ఆధ్యాత్మికమైన దైవవర్తమానములు, ప్రజలందరికి అర్థమయ్యే రీతిలో చక్కని క్రీస్తు సువార్త, క్రైస్తవులకు, క్రైస్తవేత్తరులకు అందించుటకు, ప్రత్యేక కార్యక్రమాలు; ఇంకా ఉన్నత చదువుల కొరకు విద్యా సలహాలు, ఆధ్యాత్మిక బోధనా కళాశాలల వివరాలు. ఇంకా చెప్పాలంటే అందరికి, అన్ని వేళలా ఆశీర్వాదకరముగాను, దీవెనకరముగాను, మేలుకరముగాను నుండుట కొరకు పుట్టుకొస్తున్న ఈ "GRACE GOSPEL T.V.CHANNEL" కొరకు ప్రార్థించండి. ఆర్థిక సహాయం కొరకు, టెక్నీషియన్స్ మరియు ఛానల్ అంతటి కొరకు.

**గమనిక :-** దైవజనులు వాక్యమును ఆ ప్రాంతాలలో ప్రజలకు అందించుట కొరకు, ఆలాగే మీ సాక్షములు, పాటలు వంటివి ఆ ఛానల్ ద్వారా ప్రజల మధ్యలోనికి వెళ్ళుటకు సంప్రదించవచ్చు : **9705244477, 9059206449**



## ఉద్యోగ అవకాశం

క్రైస్తవులకు మాత్రమే

మారుమనస్సు, రక్షణానుభవం కలిగి, $X^{th}$ ఆపై చదివి, పరిచర్య పట్ల ఆశక్తి మరియు సమర్పణ గలవారైయుండవలెను.

సంప్రదించండి **9396235152**


**గత నెల ఎన్ని ఆత్మలను సంపాదించావు ? ఈ నెలలో ఎంత మందికి సువార్త చెప్పుటకు ప్లాన్ చేసుకున్నావు ?**






| | | |
|---|---|---|
| V | : VIOLET | - DIGNITY |
| I | : INDIGO | - PEACE |
| B | : BLUE | - తలపైకి ఎత్తికొని చూడాలి |
| G | : GREEN | - పచ్చదనాన్ని ఇస్తాను |
| Y | : YELLOW | - SMILE |
| O | : ORANGE | - HEALTH IS WEALTH |
| R | : RED | - BODY BLOOD |

**ఒక రోజు 7 కలర్స్ కూడా "నేను గొప్పంటే నేను గొప్ప" అని దెబ్బలాడు కుంటున్నాయి. ఆ సంభాషణ ఏమిటో చూద్దాం.**

**V** - నేను డిగ్నిటీకి మారు పేరు, రాజులు, అధికారులు, ఉన్నతమైన వారంతా నన్నే ఎంచుకుంటారు.

**I** - నేను శాంతికి చిహ్నమును,నేను లేకపోతే భూమి మీద శాంతే లేదు.

**B** - నేను ఆకాశములో మేఘములను నీలి రంగులో ఉంచి అందరూ నావైపు(తల ఎత్తుకునేటట్లు) చూచేలా చేస్తాను.

**G** - నేను లోకమంతటికి పచ్చదనాన్ని అందిస్తాను. నేను ఆశీర్వాదములకు గుర్తు.

**Y** - నేను చిరునవ్వుకి గుర్తు. నేనే గాని లేకపోతే ఇంక ఈ లోకమంతా ఆనందంగా ఉండదు. అంతే కాక ఎక్కువ పండ్లు నా రంగును ధరించకపోతే పండ్లుగా మారవు.

**O** - రంగులన్నిటిలో నా రంగే వేరు, నన్ను మించిన అందము ఇక దేనికి లేదు. నేను ఆరోగ్యానికి గుర్తు. మరి నేను లేకపోతే ఈ లోకమంతా అనారోగ్యంగా ఉంటుంది. Orange Fruit.

**R** - నేను రెడ్‌ని, ప్రతి మనిషిని బ్రతికించే బ్లడ్ నా రంగునే ఎంచుకుంటుంది. పొరపాటున నా రంగు గాక ఇక ఏ రంగు మారినా ఆ మనిషి అనారోగ్యము పాలవుతాడు. అఖరికి యేసుక్రీస్తు ప్రభువు కూడా నా రంగు ఎరుపు రంగు కల్గి రక్తము కార్చి సర్వమానవాళిని రక్షించారు.

అయితే, ఒక రోజు పెద్ద మేఘం ఆ రంగులన్నిటిని ఆహ్వానించి మీరందరు కలిసి నా దగ్గరకు రండి అని పిలిచింది. అవన్నీ అప్పటి వరకు ఎవరి గొప్ప వాళని చెప్పుకున్నారు. అప్పుడు అన్ని కలిసి ఒకేసారి మేఘం దగ్గరికి వెళ్ళాయి. అప్పుడు వెంటనే మేఘాలన్ని కలిసిపోయి వర్షముగా కురిసాయి. ఆ కలయిక పేరే **"రెయిన్‌బో / ఇంద్రధనస్సు"**. రెయిన్‌బో చూడడానికి ఎంతో బాగుంది. చూడముచ్చటగా ఉంటుంది.

నీతిని గమనించారా? పిల్లలు, పెద్దలు ఎవరైనా సరే, నేను అనే స్వభావము నీలో ఉన్నంతకాలము నీవు ఏమి చేయలేవు. నీవు నీ కుటుంబములో లేదా నీ స్నేహితులతో కలిసి ఏదైనా సరే చేయడానికి పూనుకుంటేనే నీవు ఏదైనా సాధించగలవు. ఆ రంగులు లాగా అంటే మీరు మీ స్నేహితులతో లేదా కుటుంబికులతో కలిస్తే రెయిన్‌బో లాగా ఉంటారు. అంతేగాక అవి కలిసి మబ్బును లేదా మేఘాన్ని కరిగించి వర్షము కురిపించినట్లే మీరు కూడా గొప్ప గొప్ప కార్యాలను జరిగించేవారుగా మారుతారు. **"సహోదరులు ఐక్యత కలిగి ఉంటే ఎంత మేలు!, ఎంత మనోహరము!".** కీర్తన- 133:1

Young Revivals

## ఫిబ్రవరి యూదుల క్యాలెండర్

**FEBRUARY = షెబాత్ (SHEBAT)**

1. 23వ దినము – ఇశ్రాయేలీయులలో 10 గోత్రములవారు బెన్యామీనీయులతో చేసిన విషాదకర యుద్ధమునకు జ్ఞాపకార్థముగా ఉపవాస దినము. – న్యాయా॥ 20
2. 29వ దినము – యూదులకు గొప్ప పాత నిబంధన శత్రువైన అంతియొక ఎపిఫనేసు మృతినొందిన జ్ఞాపకార్థ దినము.

బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పించుము, వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు.

చిన్నపిల్లలను దేవుని యొద్దకు ఎలా నడిపించాలి ? R.C.F. ద్వారా

ఏప్రిల్ నుంచి

1 SUNDAY SCHOOL TEACHERS TRAINING

సండేస్కూల్ టీచర్స్ ట్రైనింగ్ పొందుకునే అవకాశం

✤ 6 నెలల తరువాత 2 రోజులు సెమినార్ నిర్వహించి సర్టిఫికెట్ తో మెటీరియల్ మరియు అభిషేక ప్రార్థన తో సిద్ధపరచబడతారు.

2 SPOKEN ENGLISH for all
స్పోకెన్ ఇంగ్లిష్ (ప్రత్యేకంగా పాస్టర్లకు) (Special for Pastors)

అనాధులను చేర్చుకొనబడును



నిజముగా అనాధ పిల్లలను మీరు గుర్తించినట్లైతే, అలాంటి వారిని జె.సి.హోమ్ లో చేర్చవచ్చు.

1. పూర్తిగా తల్లిదండ్రులు లేనివారు
2. తల్లిగాని, తండ్రిగాని లేకపోగా వారికి ఏ ఆదరణ లేనివారైతే
3. తల్లిదండ్రులు ఉండి కూడా పూర్తిగా నిస్సయోజకులై పిల్లలకు కనీస వసతి లేకుండా రోడ్డున పడినట్లయితే
4. విద్యార్థులు జ్ఞానము గలవారై చదువులో ఉత్తీర్ణులై ఉండాలి చదవాలనే తపన ఉన్నవారికి మాత్రమే అవకాశం.

గమనిక : బాగా ఆచి తూచి ఆలోచించి సంపూర్ణ వివరములు తెలుసుకున్నాకే మమ్మును సంప్రదించండి. లేదంటే మీ, మా విలువైన సమయము వృధా అవుతుంది.

వివరములకు JESUS COMFORT HOME : 9391212027




J.C.HOME అనే అనాథ ఆశ్రమములో పోషించబడుచున్న దేవుని పిల్లలకు మీరు సంవత్సరములో **ఒక్క రోజు స్పాన్సర్ (365-1)** చేయవచ్చు. అది కూడా మీ పుట్టినరోజు, పెళ్ళిరోజు లేదా ఏ శుభ సందర్భానైన స్పాన్సర్ చేసి **పిల్లల్ని ఆనందింపజేయవచ్చు.** ఇప్పటికే మీలో కొంతమంది ఇలా చేస్తున్నారు - మీకిష్టమైతే ముందుగా డేట్ బుక్ చేసుకోగలరు. మీకు తెలిసిన వారికి తప్పక చెప్పండి.

తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును,నిష్కళంకమైన భక్తియేదనగా దిక్కులేని పిల్లలను ,విధవరాండ్రను వారి ఇబ్బందులలో పరామర్శించుటయే... యాకోబు 1:27

JESUS COMFORT HOME

జె.సి హోమ్ వారి ఆహ్వానం

మా ప్రియమైన జె.సి హోమ్ స్పాన్సర్స్‌కు, అభిమానులకు ప్రభువు పేరట వందనములతో తెలియజేయునది.




నిత్య అవసరములు : గ్రుడ్లు, రైస్, ఆయిల్, పప్పులు, కూరగాయలు, చికెన్, స్నాక్స్ మొ॥

అవసరతలు : ఐరన్ బాక్స్, చాపలు, చార్జింగ్ లైట్స్, గ్రైండర్, పాత్రలు మరియు ముఖ్యముగా ఈ సంవత్సర స్కూల్ ఫీజులు చెల్లించాల్సి ఉంది.

గమనిక : మీరందించే సహాయం ధన రూపేణా కాక వస్తు రూపాన ఇస్తే మంచిది. మీకిష్టమైన ఏ వస్తువులైనా సరే మీరే స్వయంగా మీ చేతుల మీదుగానే అందించవచ్చు. దయతో ప్రార్థించండి! వీలైతే సహకరించండి!!

S. Nageswara Rao, A/c. No: 3061 2852 471,
S.B.I, B.H.P.V Branch, Visakhapatnam.

అడ్రస్ : మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక,ఎ.కె.సి కాలని,మల్కాపురం.
Malkapuram Police Station Backside, A.K.C.Colony, Malkapuram.
9396235152
7842492775

హోమ్ స్పాన్సర్స్ అయిన మీ కొరకు మేము ప్రతిరోజు, ఉదయం, సాయంత్రం ప్రార్థన చేయుచున్నాము. దయతో మీరు కూడా మా కొరకు ప్రార్థించండి.



# ఎడిటో 'రియల్'

## ఆనందించెదను సంతోషించెదను

**ప్ర**భువునందు ప్రియులైన ఆర్.సి.ఎఫ్ పాఠకులకు కృపామయుని నామములో వందనములతో వ్రాయునది...

ప్రియ పాఠకులారా మీరు దేనియందు ఆనందించుచున్నారు?, సంతోషించుచున్నారు?. ప్రపంచములో ఎక్కడ చూచినా ఏదో ఒక రకమైన భయంకరమైన విపత్తుతో కూడిన పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఎటు చూచినా అల్లకల్లోలము, హత్యలు, ఆత్మహత్యలు, మానభంగములు, యాక్సిడెంట్లు, తుఫానులు, భూకంపాలు వంటి భయంకర పరిస్థితుల్లో ఈ ప్రపంచం కొట్టుకుపోతుంది. ఈ పరిస్థితులన్నిటి మధ్యలో జీవిస్తున్న నీ పరిస్థితి ఎలా ఉంది. కష్టాలు, నష్టాలు, దుఃఖం, భయం, ఆందోళనతో దినదిన గండం క్రింద ఒక దినము గడిస్తే వెయ్యి దినములుగా భావిస్తున్నారా?. ఆనందాన్ని, సంతోషాన్ని కోల్పోయి ఏమి చేయాలో కూడా దిక్కు తోచని స్థితిలో సతమతమవుతూ చతికిలపడ్డారా?

ప్రియ పాఠకా హబక్కూకు భక్తుడు ఇలా అంటున్నాడు.. **హబక్కూకు 3:16 :"నా అంతరంగము కలవరపడుచున్నది, ఆ శబ్దమునకు నా పెదవులు కదలుచున్నవి; నా యెముకలు కుళ్ళిపోవుచున్నవి నా కాళ్ళు వణకుచున్నవి"**. ఒక ప్రక్క అంతరంగము కలవరపడుచున్నది మరో ప్రక్క ఆ శబ్దమునకు పెదవులు కూడా కదులుచున్నవి. అంతేగాక యెముకలు కుళ్ళిపోవుచున్నవి, కాళ్ళు కూడా వణకుచున్నవి అని తన ఘోరస్థితిని చెప్పుచూ

**హబక్కూకు 3:17 : "అంజూరపు చెట్లు పూయకుండినను, ద్రాక్షచెట్లు ఫలింపకపోయినను, ఒలీవచెట్లు కాపులేకయుండినను, చేనిలోని పైరు పంటకు రాకపోయినను, గొఱ్ఱెలు దొడ్డిలో లేకపోయినను, సాలలో పశువులు లేకపోయినను"** తన పరిస్థితి అలా ఉన్నప్పటికిని క్రింది వచనముల లో యేసు నందు ఆనందించెను.

**హబక్కూకు 3:18 : "నేను యెహోవాయందు ఆనందించెదను, నా రక్షణకర్తయైన నా దేవునియందు నేను సంతోషించెదను."** తన పరిస్థితి ఎలాగున్నా గాని, నేను వాటివైపు చూడక నేను యెహోవాయందు ఆనందిస్తాను, నా రక్షణకర్తయైన నా దేవునియందు నేను సంతోషిస్తాను ఎందుకంటే ప్రభువగు యెహోవాయే నాకు బలము, ఆయనే నా కాళ్లను లేడి కాళ్ళవలె చేయును. ఉన్నత స్థలముల మీద ఆయన నన్ను నడువజేయును.

<u>పాఠకా గమనించావా</u> ? హబక్కూకు నిరీక్షణ పరిస్థితులు ఎంత ఘోరముగా నున్నప్పటికి కూడా ఆయన నమ్మిన దేవుడు ఉన్నత స్థలముల మీద నడువజేస్తాడు అనే నిరీక్షణ ఎంత గొప్పది. మరి నీవు అలాంటి నిరీక్షణ కలిగి ప్రభువును బట్టి ఆనందించి, సంతోషించగలవా?

పేతురు నీటిపై నడుస్తానంటే నడువమ న్నాడు ప్రభువు – నడవబోయి మరలా అనుమానముతో క్రిందికి చూశాడు. అంతలో మునిగిపోసాగాడు. అయినా తెలివిగా తడబడకుండా వెంటనే తన స్వప్రయత్నాలు చేయకుండా ప్రభువా రక్షించు అని చిన్న ప్రార్థన చేయగానే, వెంటనే ప్రభువు హస్తముతో పట్టుకొని లేవనెత్తాడు.

మరి నీవు కూడా నీ స్వప్రయత్నాలు మాని ప్రభువు చేతికి నీ చేతిని ఇస్తావా? రోమా 12:11 "ఆసక్తి విషయములో మాంద్యులుకాక, ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువును సేవించుడి, నిరీక్షణగలవారై సంతోషించుడి – శ్రమయందు ఓర్పు గలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి". ఆపై ప్రభువును నీకు నిశ్చయముగా సహాయం చేయును.

జీవన్

## యూత్ జర్నీ

- జీవితం అనే వాహనం ఎక్కి కర్తవ్యం దారిలో ప్రయాణం ప్రారంభించు.
- యౌవ్వనం అనే పల్లం వస్తుంది. బ్రేకులు వెయ్యకపోతే పశ్చాత్తాపం అనే చెట్టుకు గుద్దుకుంటావు.
- వ్యసనం అనే ఎడమవైపు బోర్డు కనబడుతుంది. అటువెళ్తే ఊబిలో వాహనం ఇరుక్కుపోతుంది.
- తిన్నగా వస్తే సమస్యల గతుకుల రోడ్డు వస్తుంది.
- బంధం అనే అడవిలోంచి ప్రయాణం చెయ్యాల్సి ఉంటుంది.
- లోభం అనే జలపాతాలూ, స్వార్థం అనే లోయలూ ఆహ్వానిస్తాయి.
- వాటి మాయలో పడకు. నమ్మకం అన్న బోర్డు దగ్గర ఆగు.
- అక్కడ 'శాంతి' అనే ఉద్యానవనం ఉంటుంది. నీకు నీవే గైడ్, గార్డ్... కాక యేసయ్యను గైడ్‌గా కల్గియుండు. అప్పుడు నీవు చేరవలసిన స్థలానికి లాభదాయకముగా, సురక్షితముగా చేరుకుంటావు.

– ప్రాఫెట్

## స్వైన్ ఫ్లూ గురించి తెలుసుకోండి

ఇది **H1N1** వైరస్ వల్ల వస్తుంది. పందులు (స్వైన్స్) దీనికి వాహకాలు, అందుకే దీనికి స్వైన్ ఫ్లూ అని పేరు, పందుల నుండి మానవులకు సంక్రమిస్తుంది. ఈ వ్యాధిగ్రస్తుడు తుమ్మినప్పుడు ఈ వైరస్ ఇతరులకు వ్యాపిస్తుంది. చలిగా ఉండే వాతావరణం దీని వ్యాప్తికి అనుకూలం. ఈ వ్యాధిలో 3 దశలు ఉంటాయి.

**1st Stage** :- జలుబుతో మొదలై జ్వరం రావటం

**2nd Stage** :- ఆయాసం, శ్వాస పీల్చటం కష్టమవటం

**3rd Stage** :- ఊపిరితిత్తులకు infection సోకుతుంది

**వ్యాధి నిర్ధారణ :–** రక్త పరీక్ష చేయటం ద్వారా (PCR Test)

**తీసుకోవలసిన జాగ్రత్తలు :–** ముక్కుకు సర్జికల్ మాస్క్ ధరించాలి.

- జలుబు, ఆగకుండా వచ్చే జ్వరం, ఆయాసం, శ్వాస పీల్చటం కష్టమవటం మొదలైన లక్షణాలు మీలో ఉంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించండి.
- స్వైన్ ఫ్లూ వ్యాధికి మందు ఉంది. భయపడనవసరం లేదు. అయితే నిర్లక్ష్యం మాత్రం పనికి రాదు.
- ఈ వ్యాధి గురించి అందరికీ తెలియజేయండి. మిమ్మల్ని మీరు కాపాడుకోండి – మీ తోటి వారిని కూడా కాపాడండి.

### స్వైన్ ఫ్లూ వ్యాధికి విరుగుడు

**రోజు 4 నుండి 6 తులసి ఆకులు తింటే స్వైన్ ఫ్లూ సోకదు.**



# వాసా చారిటబుల్ ట్రస్ట్ వారి సహాయం

## మర్రివలస చర్చ్ కన్‌స్ట్రక్షన్



**మర్రివలస, న్యూస్‌లింక్ :–** మర్రివలసలో నూతన సంఘం స్థాపించబడింది. ఈ సంఘాన్ని నిర్మించుటకు వాసా చారిటబుల్ ట్రస్ట్ వారు ఆర్థిక సహాయాన్ని అందించారు. సహో॥ రవి & ఇశ్రాయేలు బృందం వారి ద్వారా గత 4 సం॥ల క్రితము పరిచర్య ప్రారంభించి ఇప్పటికి సుమారు 8 మంది బాప్తిస్మము పొంది పరిశుద్ధుల సహవాసములో చేర్చబడిరి. ఈ పరిచర్య అభివృద్ధి కొరకు ప్రార్థించండి.

## సబ్బవరం చర్చ్ ప్రారంభోత్సవం

సబ్బవరం సంఘమును జె.పి.వాసా & శ్రీమతి రోస్ ఇందిరా వాసా గార్లు ప్రారంభించారు. కొండ ప్రాంతాలలో దేవుని సేవకులుగా పరిచర్యను కొనసాగిస్తున్న 100 మందికి మిషనరిలకు బ్యాగులు అందించారు.



మందిరాన్ని ప్రారంభిస్తున్న Trust Chairman **J.P. VASA & Smt. Rose Indira vasa** దంపతులు



సేవకులకు బ్యాగులు అందిస్తున్న దృశ్యం

### ప్రార్థించండి

దయతో ప్రార్థించండి! ఈ పత్రిక అభివృద్ధి కొరకు, అనేకులకు ఆశీర్వాదకరముగా నుండునట్లు ఆర్థిక సహాయము కొరకు, ఎడిటర్‌కు జ్ఞానాభివృద్ధి కొరకు మీ అనుదిన ప్రార్థనలో దయతో జ్ఞాపకం చేసుకొనండి.

సువార్త ప్రకటించాలనే ఆశ వుందా? అయితే కాల్ చెయ్యండి : **9966353664**.

**PRAYER OIL**

72 గం॥లు సంఘమంతా ఉపవాసముతో ప్రార్థించిన రివైవల్ యెరూషలేము ప్రేయర్ ఆయిల్ కొరకు సంప్రదించండి. రోగములు, బాధలు, దయ్యాలను పారిపోగొట్టగల శక్తివంతమైన

**ప్రేయర్ ఆయిల్**

**9542786220**

# ఇల్లాలి వేనా ?

పెద్దలు ఒక సామెత చెబుతారు **"ఇల్లును చూసి ఇల్లాలును చూడాలని"**. ఓ గృహ యజమానురాలా! నీ ఇల్లును చూస్తే నిన్ను ఈ ఇంటి యజమానురాలు భలే ఇల్లాలు అని అన్నారా ఎప్పుడైనా?

అంటే నిజముగా నీవు నీ ఇంటి ఇల్లాలువే; ఒకవేళ అనకపోతే ఎందుకనలేదో పరీక్షించుకోగలవా?

నీకు దేవుడిచ్చిన ఇల్లు అది చిన్నదైనా, పెద్దదైనా, గుడిసె అయినా, పెంకుటిల్లు, రేకుల షెడ్, డాబా లేదా బంగ్లా అయినా సరే, అది కూడా అద్దెదైనా, సొంతదైనా సరే దానిని నీవు ఇల్లాలువలె చక్కదిద్దుకుంటున్నావా? ఎందుకంటే కొన్ని ఇండ్లలోకి వెళ్ళి చూస్తే వారికున్న వస్తువులను ఎంతో చక్కగా అలంకరించుకొని, చూడముచ్చటగాను, అకర్షనీయముగాను అలంకరించుకొని ఎవరు చూసినా అబ్బా ఎంత బాగుంది అనేటట్లు సిద్ధపరచుకొంటారు. అది జ్ఞానవంతురాలి లక్షణం. మరికొందరి ఇండ్లను చూస్తే హీనముగా, అసహ్యముగా, ఇంట్లోకి వెళ్ళాలంటే కూడా మనస్సు అంగీకరించలేనంత చెండాలంగా ఉంటాయి. ఎక్కడ వస్తువులు అక్కడే, ఎక్కడి బట్టలు అక్కడే, ఇంటినిండా చెత్తా చెదారం ఇంకా దుర్వాసనతో ఉంటాయి. ముఖ్యముగా బాత్‌రూమ్‌లలో నాచు పట్టేసి, నల్లగా, ఒక సెకెను కూడా ఉండడానికి ఇష్టములేనంత అసహ్యముగా ఉంటాయి. అది బుద్ధిహీనురాలి దర్లక్షణం.

దేవుని వాక్యము చెబుతుంది **"జ్ఞానవంతురాలు తన యిల్లు కట్టును"**; మూఢురాలు తన చేతులతో ఇల్లు ఊడ బెరకును. సామెతలు 14:1. మొదట నీ దేవుడు నీకు ఇచ్చిన నీ జీవితము అనే ఆత్మీయ ఇల్లును, ఆత్మీయ ఇల్లును చక్కగా చక్కదిద్దుకోవాలి.

దానికంటే ముందుగా నీ ఇంటిని పరిశుభ్రముగా నుంచుకోవాలి. ఎందుకంటే... దైవజనుడు ఇలా అన్నారు. మొదట నీ ఇల్లు శుభ్రముగా ఉంటే, ఆపై నీ శరీరము(ఒళ్ళు) శుభ్రముగా చేసుకుంటావు. అప్పుడు నీ హృదయము అనే ఇల్లు ప్రశాంతతో శుభ్రము చేయబడి, ఆ ప్రశాంతతో కూడిన హృదయములో, ఇంటిలో దేవుడు (ప్రభువు) నివాసముంటారు. ప్రభువు నీలో నివసించాలనే ఆశ నీలో ఉందా? ఉంటే పై విధముగా చేసి ప్రభువు నీతోను, నీ ఇంటి వారందరితోను ఉండేటట్లు చేసుకొనుట నీ వశమైయున్నది. ఇంకేముంది ప్రభువు నీతో, నీ ఇంటి వారితో ఉంటే నీవు, నీ ఇంటి వారు ఏ శోధనలకు, వేధనలకు, భయానికి ముఖ్యముగా దుష్టుని కబంధహస్తాలలోకి చిక్కకుండా ఆయన ఎల్లవేళలా మిమ్ములను కాపాడుతాడు.

ఓ ఇంటి యజమానురాలా "ఇల్లాలా" ఇప్పుడైనా సరిచేసుకొని సకలాశీర్వాదాలు పొందుకుంటావా? మరి!!

నా యందు మీరును, మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును. **"మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమ పరచబడును." - యోహాను 15:7.**

--- ooo ---

## తెలుసుకో ! - నేర్చుకో !!

కనికరము పొందాలన్న
కృపను పొందాలన్న
కార్యమును చూడాలన్న
కల్వరి రక్షణ పొందాలన్న
→
కఠిన మనస్సు తీసివేసుకోవాలి
కడవరకు నిలబడాలనే కోరికుండాలి
కడుపు మాడ్చుకోవాలి (ఉపవాస ప్రార్థన చెయ్యాలి)

## లిటిల్ నాలెడ్జ్ ఫర్ కిడ్స్




### మత్తయి గత సంచిక జవాబులు

1. హేరోదు 2 : 1
2. జ్ఞానులు, తూర్పు దేశము 2 : 1
3. యూదుల రాజుగా 2 : 2
4. తూర్పు దిక్కున 2 : 2
5. హేరోదు రాజు, యెరూషలేము వారందరును కలవరపడిరి. 2 : 3
6. యూదయదేశపు బేత్లెహేమా, నీవు యూదా ప్రధానులలో ఎంత మాత్రమును అల్పమైన దానవు కావు; ఇశ్రాయేలను నా ప్రజలను పరిపాలించు అధిపతి నీలో నుండి వచ్చును అని ప్రవక్త ద్వారా వ్రాయబడింది. 2 : 5
7. జ్ఞానులకు ముందుగా నడిచెను 2 : 9
8. హేరోదు దగ్గరకు వెళ్ళవద్దని స్వప్నమందు దేవుని చేత బోధింపబడిరి. 2 : 12
9. బంగారమును సాంబ్రాణిని బోళమును తీసుకొని వచ్చారు. 2 : 11
10. ఇంటిలో నుండగా జ్ఞానులు వచ్చిరి 2 : 10

### మత్తయి 2 13 - 23 వచనములు

1. హేరోదు రాజు ఎవరిని సంహరించాలని వెదకుచున్నాడు ?
2. ప్రభువు దూత స్వప్నమందు యోసేపునకు ప్రత్యక్షమై ఎక్కడికి వెళ్ళమన్నారు ?
3. ఎవరి గురించి హేరోదు ఆగ్రహము తెచ్చుకున్నారు?
4. ఎన్ని సంవత్సరములు తక్కువ వయస్సు గల మగ పిల్లలనందరిని వధించెను ?
5. ఎవరు చనిపోయిన తరువాత ప్రభువు దూత ఐగుప్తులో యోసేపునకు స్వప్నమందు ప్రత్యక్షమైరి?
6. ప్రభువు దూత యోసేపుకు ఎన్నిసార్లు ప్రత్యక్షమైంది?
7. హేరోదు రాజు తరువాత ఎవరు ఏలుబడి చేశారు?
8. రెండవ సారి ప్రభువు దూత ప్రత్యక్షమై ఎక్కడికి వెళ్ళమన్నారు?
9. వారు ఏ ఊరిలో కాపురముండిరి?
10. ఏ ప్రవక్త ద్వారా చెప్పబడిన వాక్యము నెరవేర్చబడింది?

## ప్రతి నెల ఒక్కో అపోస్తలుల చరిత్ర ! చదివి ఆనందించండి



# బర్తొలొమయి (నతనియేలు)

గత సంచిక తరువాయి...

బర్తొలొమయి తన బోధనలలో విగ్రహారాధనను బహిరంగముగా ఖండించేవాడు. ఇతడు తలపై ఉంగరాలజుట్టు, తెల్లని మేనిఛాయతో, విశాలమైన కన్నులుగల, కొనదేలిన సూది ముక్కుతో, తన తల వెంట్రుకలు చెవుల వరకు పెరిగి అక్కడ కూడ నెరసిన తెల్లని వెంట్రుకలతో, పెరిగిన గెడ్డము, అంత పొడవు కాక పొట్టి కాక మధ్యస్థ ఎత్తు గలిగి ఊదారంగు చారలు గల తెల్లటి అంగీని ధరించేవాడు. ఇతని పై వస్త్రము ఊదారంగు ముత్యాలతో నాలుగు ప్రక్కలా కుట్టబడి యుండేది. దీనిని ఇతడు తన అంగీపై కప్పుకొనేవాడు. ఇతడు సేవచేసిన సుమారు 26 సం॥ల కాలములో ఇతని అంగీ పైవస్త్రము పాతదిలా లేదు. చిరిగిపోలేదు. ఇతని పాదరక్షలు, చెప్పులు లేక బూట్లు తన పరిచర్య కాలములో ఇంచుమించుగా 26 సం॥లు పాడుకాలేదు, అరిగిపోలేదు, తెగిపోలేదు అని గమనించిన వారినిబట్టి చెప్పబడింది. **బర్తొలొమయి స్వరము "బూరధ్వని వలె" వినిపించేది.** ఈయన పరిచర్య అంతటిలో దేవదూతలు ఈయనకు తోడుగా ఉండేవి. ఇతను బహు భాషా కోవిదుడు. తన సేవా, పరిచర్య, కాలమంత చిరునవ్వుతో నుండేవాడు. అంతము వరకు ఇతడు తన కార్యక్రమములను బహు చక్కగా నిర్వర్తించాడు.

బర్తొలొమయి అనేక అద్భుతములు తన పరిచర్యలో చేసాడు. అక్కడి రాజు కుమార్తె పిచ్చిది. ఆ అమ్మాయిని బాగుచేసి రాజు పూజించు విగ్రహమును బాహాటముగా బయటకు తెప్పించి అందరి సమక్షములో ఆ విగ్రహములో దాగుకొనియున్న సాతానును గద్దించగా అది బయటకు వచ్చింది. ఆ సాతానును పారద్రోలాడు. అందరూ ఈ సాతానును చూశారు. ఇది చురుకైన ముఖము గలిగి నల్లగా వుంది. పొడవాటి గెడ్డము పాదములవరకు కలిగి ఎర్రటి కళ్ళు, మండుతున్న అగ్ని జ్వాలలవంటి ఊపిరి, ముళ్ళపంది శరీరముపైగల ముళ్ళవంటి రెక్కలు గలిగి, చూచుటకు భయంకరముగా ఉన్నది.

ఈ దారుణమైన విషయాన్ని రాజు, పూజారులు, ప్రజలు అందరూ కళ్ళారా చూశారు. ఆ తరువాత రాజుతో సహా అనేకులు క్రైస్తవులుగా మారి బాప్తీస్మము పొందారు. **అంగీకరించనివారు**, రాజు సోదరుడైన **"ఆస్టియాగసు"** నొద్దకు వెళ్ళారు. **ఇతడు వెంటనే బర్తొలొమయిని బంధించాడు. చెరలో పెట్టించి, గుదియలతో కొట్టించి, కర్రలతో బాది, ఆయన చర్మమును ఒలిపించి, హింసకు, బాధకు గురిచేసి ఆయనను సిలువ మరణమునకు అప్పగించాడు.** బర్తొలొమయి యేసుప్రభువు యొక్క హతసాక్షిగా మరణించాడు.

కాన్‌స్టాంటైన్ కాలములో "ఎడిక్ ఆఫ్ మిలాన్" అనేక పరిశుద్ధ దేవాలయములు, పరిశుద్ధ ప్రదేశములు కనుగొనబడ్డాయి. దానిలో ఆర్మేనియా నుండి పాలస్తీనాకు వచ్చిన యాత్రికులను గూర్చి కూడా వుంది. అప్పటికే ఆర్మేనియా ప్రాంతమంతా దేవాలయములు సముదాయంతో నిండిపోయింది. అనేకమైన జ్ఞానపీఠములు కనుగొనబడ్డాయి.

క్రీస్తుశకము (325-335) ప్రాంతములో యెరూషలేములో "మెకారియన్" అనే బిషప్పుకు ఆర్మేనియా బిషప్పు "వర్డెన్స్"కు మంచి సంబంధబాంధవ్యాలు వుండేవి. ఆర్మేనియా దేవాలయములో తద్దయి, బర్తొలొమయిల సమాధులు బయలుపడ్డాయి. ఇప్పటికీ ఆ సమాధులు సజీవ సాక్ష్యములుగా ఉన్నాయి.

ఆ తరువాత రోమన్ కథోలిక ప్రచార వ్యవహార కార్యక్రమంలో ఈ అపోస్తలుల అస్థికలు కాలక్రమేణ స్థాన భ్రంశము చెందాయి. అనేక ప్రాంతాలలో వారి విడిభాగములు భద్రపరచబడ్డాయి. బర్తొలొమయి అవశేషాలు ఎక్కువగా రోమాలో భద్రపరచబడ్డాయి.

### అస్తికలపై కొన్ని విశేషములు

క్రీ.శ. 508లో అనస్టేషియన్ చక్రవర్తి మెసపటోమియాలో డ్యూవాన్ పట్టణాన్ని కట్టించాడు. ఇతడు అనేకమంది పరిశుద్ధుల అస్తికలను ఈ "డ్యూవాన్" పట్టణమునకు రప్పించాడు. ఆ కాలములో యాత్రికుడైన బిషప్పు గ్రెగరి ఆరవ శతాబ్ధము చివరికాలము నాటికి అనేక అపొస్తలుల క్రైస్తవుల అవశేష అస్థికలను "సిసిలీ" ప్రాంతమునందలి "నిపాలి" ద్వీపమునకు రప్పించాడు. ఆ తరువాత క్రీ.శ. 809లో **అనస్టేషియన్ పుస్తక భాండాగార అధిపతులు కొన్ని అవశేషములను, "బెనవెందో" ప్రాంతానికి, ఆ తరువాత క్రీ.శ.983లో** దిట్టో-3 చక్రవర్తి తన కాలములో రోమాకు రవాణా చేసారు. ప్రస్తుతము ఈ అస్తికావశేషములు, ఎముకలు, పుర్రెలు **టైబరుపై గల బర్తొలొమయి దేవాలయ గర్భగుడిలో ముఖ్యప్రార్థనా పీఠం క్రిందకు చేర్చబడ్డాయి.** ఈయన ముంజేతిని బిషప్ బెనవెంటో పరి.ఎడ్వర్డ్ కఫెషర్‌కు యిస్తే అతడు వాటిని కాంటర్బరీ దేవాలయమునకు చేర్చాడు. ఇవి కథొలిక్కుల వాస్తవిక రచనల ద్వారా బయల్పడిన వాస్తవాలు. అయితే చివరకు బర్తొలొమయి అస్తికావశేషాలు ఎక్కువగా టైబరు నది ద్వీపములో ఈయన పేరుతో కట్టబడిన దేవాలయములో దాచబడి పదిలపర్చబడినవని హో ఎవర్ వ్రాతల ద్వారా స్థిరపడింది.

### బర్తొలొమయి చర్యలు (బైబిలులో)

ఇతడు ఫిలిప్పు ద్వారా ప్రభువునొద్దకు నడిపించబడ్డాడు. యెరూషలేము దేవాలయం వద్ద ఈయన ఫిలిప్పుతో ఇతర శిష్యులతో అనేకసార్లు కలిసి ఉన్నాడు. లవొదికయ, కొలస్సీ ప్రాంతాలలో ఫిలిప్పుతో గూడా పరిచర్య చేసాడు.

**రోమా ప్రోకాన్సులేటు భార్య ఈయన ప్రార్థనల ద్వారా స్వస్థత పొంది ప్రభువును అంగీకరించింది. కాని ఆమె భర్త బర్తొలొమయిని సిలువ మరణమునకు అప్పగించాడు. ఈ విధముగా ప్రపంచంలో అనేక ప్రదేశములలో పరిచర్య చేశాడు.**

**బర్తొలొమయి మరణించిన ప్రదేశం ప్రస్తుత పేరు "అజర్‌బైజాన్". పాతపేరు "ఆల్‌బెనోపోలిస్".** ఈ పట్టణమును ప్రస్తుతము **"డెర్‌బెండ్"** అని పిలుస్తారు. ఇది సముద్ర ముఖద్వారములో వుంది. ఇక్కడ స్టెప్పీలనేవారు గుర్రముల వ్యాపారమును చేసేవారు. వీరు అడవి మనుష్యులు. ఈ ప్రాంతమునకు వ్యాపార నిమిత్తము అనేకులు వస్తూ పోతూ ఉండేవారు. 1294లో మార్కొపోలో యాత్రికుడు ఈ ప్రాంతమును దర్శించాడు. "బ్రెహరియమ్ అపోస్టలోరమ్" ద్వారా బర్తొలొమయి చర్మమును ఒలిపించి సజీవముగా సిలువ మరణము విధించి చంపించారు. ఈయన పరిచర్యను రోమన్ కథొలిక్కులు గూడా ఒప్పుకొన్నారు.

బర్తొలొమయిని గూర్చి వ్రాసినవన్నియు, గ్రీకు, లాటిన్ భాషలలో వున్నాయి. ఇవి ఇప్పటికి భద్రపరచబడి వున్నాయి. వీటి ద్వారా ఆయన చర్మమును కోసిన కత్తి చిత్రము ఆయన బొమ్మతోబాటు ప్రచారములోకి వచ్చింది.

--- oooo ----

**...... వచ్చే సంచికలో మన ఇండియాకు సువార్త తెచ్చిన "తోమా" గురించి నేర్చుకుందాము .....**

# 'యూ' త్ ఫైర్ YOUTH FIRE


## సెయింట్ ఆగస్టీన్

**మనిషిగా మార్పుచెంది మహిమ పాఠాలను మానవ లోకానికి ప్రచురపరచిన మహిమోపాధ్యాయుడు, రోమన్ కాథలిక్ మిషను (ఆర్.సి.ఎమ్) ఆచార్యుడు.**

**సెయింట్ ఆగస్టీన్ ప్రపంచ క్రైస్తవ లోకానికి (ముఖ్యంగా ఆర్.సి.ఎమ్. వారికి) ఆచార్యుడిగా, ఫాదర్‌గా, గురువుగా సుపరిచితుడు. ఒకనాటి పాపి. ఐతేనేం అతనిలోని మార్పు విమర్శకులను సైతం ఆలోచింపచేసింది. తన కాలంలో వాగ్ధాటితో క్రీస్తు సువార్తను ప్రబోధించి ఎందరికో ఆదర్శప్రాయుడయ్యాడు. ఆ మహానుభావుడి క్లుప్త జీవితగాథను యిప్పుడు వినండి.**

నార్త్ ఆఫ్రికా దేశములోని చిన్న పట్టణములో ఆగస్టీన్ జన్మించాడు. తండ్రి విగ్రహారాధికుడు. తల్లి మంచి క్రైస్తవ విశ్వాసురాలు. చిన్ననాటి ఆగస్టీన్ మనస్సు చదువుకంటే కూడా సరదాల తట్టు మొగ్గింది. విచ్చలవిడి విలాసాలతో కాలక్షేపం చేసేవాడు. క్రైస్తవ విశ్వాసాలను తృణప్రాయంగా త్రోసి పుచ్చేవాడు. విలాసాలు, దొంగతనాలు, వ్యభిచారం, వ్యసనాలు, కొట్లాటలు యివి తన చిన్ననాటి నేస్తాలు. వేరే వారి ద్రాక్షతోటల్లోకి చొరబడి ద్రాక్షపండ్లను దొంగిలించి పందులకు ఆహారంగా వేసేవాడు. అందులో వుండే అల్ప సంతోషం కోసం, స్వల్ప సరదా కోసం.

17 సం॥ల ప్రాయంలో అంతా కాకపోయినా కొంతవరకు తన మనస్సు మార్చుకొని కార్తేజ్‌లోని హైస్కూల్‌లో చేరాడు. అనుకోకుండా తనకు చదువు బాగా అబ్బింది. తనమీద వున్న తిరుగుబోతు, జులాయి బిరుదులకు భిన్నంగా బాగా చదువుకోసాగాడు. గొప్ప కవుల, విజ్ఞాన వేత్తల పుస్తకాలను ఎడతెరపి లేకుండా పఠించేవాడు. ఐతే తల్లి క్రైస్తవ విశ్వాసాలకు విరుద్ధమైన హేతువాద సిద్ధాంతాల తట్టు ఆకర్షితుడయ్యాడు. ఏదైతేనేం ఈ పరిస్థితుల నడుమ ఆగస్టీన్ తన చదువును ముగించాడు. తను నేర్చుకొన్న సిద్ధాంతాలు అమ్మకు తెలిస్తే కోపిస్తుందని తన యీ క్రైస్తవ విరుద్ధ భావాలను ఆమెకు తెలియనివ్వకుండా ఇంట్లో నటించేవాడు. తొందర్లోనే తల్లి మోనికా కొడుకులోని యీ ప్రవర్తనను పసిగట్టింది. క్రీస్తు పట్ల తనకున్న వ్యతిరేక భావాల నిమిత్తం దేవుని యందు పశ్చాత్తాపంతో ప్రాధేయ పడమంది. కాని కొడుకులో ఏ మార్పు కనబడలేదు. చివరకు కొడుకు మీద అసహ్యాన్ని ఆపుకోలేక చీదరించుకొంది. అంతటితో ఆగకుండా ఇంట్లో నుంచి గెంటేసింది. కొడుకు మారుమనస్సు పొంది క్రీస్తులో రక్షణ పొందాలని దేవుని ముందు కన్నీటితో - కఠిన ఉపవాసాలతో ప్రార్థించేది ఆ తల్లి. ఏదో ఒక రోజు తన కొడుకు ఆగస్టీన్ రక్షణ పొంది గొప్ప క్రైస్తవుడు అవుతాడని నిరీక్షించింది. అతడి మార్పుకోసం రేయిబగళ్ళు ప్రభువు పాదల చెంత గోజాడింది. ఆ సమయంలో ఆగస్టీన్ లెక్చరర్‌గా పనిచేస్తూ కార్తేజ్‌లో ఉండేవాడు. తను ప్రొఫెసర్ పదవికోసం అప్లై చేసిన ధరఖాస్తు సెలక్టు కాబడిందని, వెంటనే బయలుదేరి రోమాకు రావల్సిందిగా అక్కడి నుండి పిలుపు వచ్చింది. ఆగస్టీన్ రోమాకు బయలుదేరాడు. అక్కడ కొడుకు చెడిపోతాడేమో అని భయపడి రోమాకు వెళ్ళవద్దని కొడుకును వేడుకుంది మోనికా. అమ్మను శాంతపరచడానికి "నేను వెళ్ళను'' అంటూ అబద్ధమాడాడు. తన గురించి దిగులుపడకుండా ప్రశాంతంగా ఉండమని బుజ్జగించి ఆమెను స్వంతవూరికి సాగనంపాడు. ఆమె అలా వెళ్ళిపోగానే అతడు ఇలా రోమా పట్టణానికి పోయే ఓడ ఎక్కాడు.



రోమాలో కాలాన్ని వెళ్ళదీస్తున్న ఆగస్టీన్‌లో నెమ్మదిగా తన పాపలతట్టు పశ్చాత్తాపం రావడం ప్రారంభమైంది. దూరంలో తన కోసం తల్లి చేస్తున్న ప్రార్థనలు కొంచెం కొంచెంగా పనిచేయడం మొదలుపెట్టాయి. ఆగస్టీన్ తనను తాను తరచి చూచే (ఆత్మపరిశీలన) ప్రయత్నం చేయగా తను ఇదివరలో చేసిన పాపాలు తనకు ఎన్నో నిద్రలేని రాత్రులను మిగిల్చాయి. తన కొడుకు రోమాలో ఉద్యోగం చేస్తున్నాడని తెలుసుకున్న ఆగస్టీన్ తల్లి అక్కడకు చేరుకుంది. భార్య వల్ల కొంతవరకైనా మారతాడని భావించి కొడుకుని పెండ్లి చేసుకోమని బలవంతపెట్టింది. ఐతే ఆమెకు తెలియని చేదు నిజం ఒకటుంది. అప్పటికే ఆగస్టీన్‌కు ఒక వేశ్యతో సంబంధముంది. ఆ వేశ్య వలన అతనికి ఒక కొడుకు కూడా కలిగాడు. సంఘ ప్రతిష్టల దృష్ట్యా అతనిని తన కొడుకుగా ఒప్పుకోవటానికి ఆగస్టీన్ నిరాకరించాడు. పరువు ప్రతిష్టల కోసం పరిస్థితులకు తలవంచక తప్పలేదు. ఆ వేశ్యను పెళ్ళాడటానికి ఆ పరువు ప్రతిష్టలే అడ్డుపడ్డాయి.

నిదానంగా ఆగస్టీన్ క్రీస్తు గురించి ఆలోచిస్తున్న కొద్దీ తన జీవితం పట్ల అంతర్మధనం మొదలైంది. మెల్లగా మారు మనస్సు రావటం ప్రారంభమైంది. కొంతకాలం పాపాలకు దూరంగా ఉండేవాడు. మరలా అంతలోనే సాతాను చేత శోధింపబడి వాటితట్టు మరలా మొగ్గేవాడు. కాలం యిలా గడుస్తుంది. ఆగస్టీన్‌లో ఈ అంతర్మధనానికి అంకురం వేసింది. అప్పటికే ఫాదర్‌గా రోమాలో పనిచేస్తున్న అంబ్రూస్ దైవ సందేశాలు, హితబోధలు, యివి తనను ఆలోచింపజేసాయి. ఇలా ఆగస్టీన్ తన పాపాలతో యుద్ధం చేస్తున్న తరుణంలో ఒక రోజు అతడు సాయంత్రం పూట సరదాగా తోటలో సంచరిస్తుండగా అకస్మాత్తుగా చిన్న స్వరం "నువ్వు బైబిలు గ్రంథం తెరచి వచనాలు చదువు" అంటూ గద్దించటాన్ని అతడికి స్పష్టంగా గోచరించింది. హడావుడిగా తన గదిలోనికి పోయి పుస్తకాల షెల్ఫ్‌లో నుంచి పరిశుద్ధ గ్రంథాన్ని తీసి ఆ వచనాల్ని చదివాడు. అందులో ఇలా ఉంది, "అల్లరితో కూడిన ఆటపాటలైనను మత్తుయినను లేకయు కామ విలాసములైనను, పోకిరి చేష్టలైనను, లేకయు కలహమైనను, మత్సరమైనను లేకయు పగటియందు నడుచుకొనునట్లు మర్యాదగా నడుచుకొందము. మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసుకొనకుడి."

"ఈ విషయాలను చదువుతుండగా నా కంటి నుండి ఉబికివస్తున్న కన్నీళ్ళు కెరటాలకు అడ్డువేయలేకపోయాను. పాపాలతో నిండిన నా బ్రతుకును తలుచుకొని వెక్కివెక్కి యేడ్చాను. ఇలా జరగటం నాకు ఒక సరిక్రొత్త అనుభవం. యింతకు ముందు ఎందరో ఫాదర్లు నాకు మారుమనస్సును గూర్చి చెప్పగా విన్నాను గాని, అవి నాకు వర్తిస్తాయని కలలో కూడా ఊహించలేకపోయాను. క్రీస్తు పరిశుద్ధ రక్తం, నా తల్లి కన్నీటి ప్రార్థనల విజ్ఞాపనల ఫలితంగా ముత్యాలకంటే అమూల్యమైన యీ పాపికి పశ్చాత్తాపాన్ని దేవుడు నాలో పుట్టించి, దాని వల్ల రక్షణ అనే కిరీటంతో నన్ను అభిషేకించాడు" అని ఆగస్టీన్ తన డైరీలో వ్రాసుకొన్నాడు. తనలోని చీకటి అదృశ్యమైపోసాగింది. సంతోషంతో గంతులు వేస్తూ 'నేను మార్పు చెందిన మనిషిని - కృపచూపబడ్డ పాపిని' అని అలౌకిక ఆనందంతో తన మార్పును గురించి సాక్ష్యమివ్వసాగాడు. క్రీస్తు రక్షణను అందుకోకుండా చేసిన అన్ని లోక తార్కికవాద పుస్తకాలను కిరసనాయిలు పోసి కాల్చేశాడు. తన ఆధ్యాత్మిక గురువైన అంబ్రూస్ ద్వారా బాప్తిస్మము పొందాడు. ఒకరోజు **391వ** సం॥లో అంబ్రూస్ ఫాదర్ గారిని పలకరించటానికి హిప్పో పట్టణానికి వెళ్ళాడు. అక్కడ ఆగస్టీన్‌ను చర్చిలో ఆదివారం ఆరాధనలో బిషప్ వర్లస్ గారు చూడగానే ఆరాధన కోసం తను తయారు చేసుకొన్న ప్రసంగాన్ని ప్రక్కన పెట్టి పరిశుద్ధాత్మ ప్రేరేపణతో "హిప్పో పట్టణంలో క్రీస్తుకు దైవ సేవకుల కొరత ఉందని, ఆత్మచేత ప్రేరేపించబడిన వారు ముందుకు రావల్సిందిగా ఆరాధనలో ప్రేక్షకులను ఆహ్వానించాడు." అక్కడున్న ఆగస్టీన్ పరిచయస్థులు వెనుక కుర్చీలో కూర్చొని మౌనంగా తనలో తాను రోధిస్తున్న ఆగస్టీన్‌ను ఆల్టర్ మీదకు ఆర్డినేషన్ (అభిషేకము) నిమిత్తం ముందుకు త్రోశారు. ఈ హఠాత్ పరిణామానికి అతడు కంగారుపడ్డాడు. ఇవి దైవిక పరిణామాలని దేవుని చిత్త ప్రకారమే జరుగుతాయని బిషప్‌గారు హితవు పలికారు.

వెంటనే అక్కడికక్కడే బిషప్ వర్లస్ ఆ పట్టణ ఫాదర్‌గా ఆగస్టీన్‌ను అభిషేకించాడు. క్రైస్తవ ఫాదర్ ఆగస్టీన్ సాధించిన విజయాలు, చేసిన సంస్కరణలను యావత్ ప్రపంచం ముక్తకంఠంతో ఆమెదించింది.


యీ ఆగస్టీన్ అనే శిలను ఒక శిల్పంగా మలిచింది తన తల్లి మోనికా ప్రార్థనలేనని అతడు గర్వంగా తర్వాత కాలంలో సాక్ష్యమిచ్చాడు. ఇంచుమించు 20 దశాబ్దాల క్రితం నాటి యీ ఆగస్టీన్‌ను యీ నాటికీ ఎందరో క్రైస్తవులు ఒక గొప్ప సంస్కర్తగా, మార్పు చెందిన మహామనిషిగా గుర్తిస్తారు. సెయింట్ అనే సత్కారంతో సెయింట్ ఆగస్టీన్‌గా రోమన్ కాథలిక్ మిషన్ వారికి యీ మహానుభావుడు యీ నాటికి చిరస్మరణీయుడు.

ప్రియ యౌవ్వనుడా! నీకు కూడా ఆగస్టీన్‌లా ముందు జీవితములో ఉన్నప్పుడే, ఇప్పుడైనా నేడే రక్షణ దినమని ఎరిగి క్రీస్తు నొద్దకు వచ్చి క్రీస్తు రక్తములో కడుగబడి పరిశుద్ధునిగా మార్పు చెంది అగస్టీన్ వలె దేవుని కొరకు జీవించు.

గమనించావా! నీ తల్లి కన్నీరు - యేసుక్రీస్తు రక్తము వ్యర్థము చేయక నేడే రక్షణపొందు.

---- oooo ----

## బైబిల్ బ్రెయిన్



### ఆదికాండము నుండి ప్రకటన వరకు 12 కాలవిభాగములుగా విభజన

| | | |
|---|---|---|
| 1. | సృష్టి కాలము | - ఆది॥ 1-11 |
| 2. | పితరుల కాలము | - ఆది॥ 12-50; యోబు |
| 3. | ఐగుప్తును విడచిన కాలము నిర్గమ॥ | - ద్వితీయోప॥ |
| 4. | స్వాస్థ్య స్వాధీన కాలము | - యెహోషువ గ్రంథము |
| 5. | న్యాయాధిపతుల కాలము | - న్యాయా॥ - 1 సమూ॥ 1-7 |
| 6. | అవిభక్త రాజ్య కాలము | - 1 సమూ॥ 8 - 1 రాజులు 11; 1 దిన॥ - 2 దిన॥ 9; కీర్తనలు - పరమగీతము |
| 7. | కల్లోల రాజ్య కాలము | - 1 రాజులు 12 - 2 రాజులు; 2 దిన॥ 10-36; యెషయా - విలాప; హోషేయ - జెఫన్యా. |
| 8. | బబులోను చెర కాలము | - దానియేలు; యెహెజ్కేలు |
| 9. | చెర విముక్తి కాలము | - ఎజ్రా - ఎస్తేరు; హగ్గయి - మలాకీ |
| 10. | సువార్త కాలము | - మత్తయి - యోహాను |
| 11. | సంఘ ప్రారంభ కాలము | - అపొస్తలుల కార్యములు |
| 12. | పత్రికల కాలము | - రోమా - ప్రకటన |

## అంత్యదినములను గూర్చిన ప్రవచనములు

1. యుద్ధములను గూర్చియు, యుద్ధ సమాచారములను గూర్చియు వినెదరు; జనముమీదికి జనమును, రాజ్యము మీదికి రాజ్యమును లేచును; అక్కడక్కడ కరవులును భూకంపములును కలుగును. - యోవేలు 3:9,10; మత్తయి 24:6-8
2. అంత్యదినములలో మనుష్యులు విపరీతమైన భౌతికవాదులై అనగా దేవునియందు భయభక్తులు లేనివారై యుందురు. - 2 తిమోతి 3:1,2; ప్రకటన 3:14-19
3. ప్రజలలో అన్యాయము, అక్రమము ఎక్కువగా ఉండును. - కీర్తనలు 78:8; సామెతలు 30:11-14; 2 తిమోతి 3:2,3
4. మనుష్యులు భూమిమీద విపరీతముగా విస్తరించెదరు. - ఆదికాండము 6:1
5. మనుష్యులలో వేగము మరియు తెలివి అధికమగును. - దానియేలు 12:4
6. మనుష్యులు క్రైస్తవ విశ్వాసమునుండి వైదొలగెదరు. - 2 థెస్స॥ 2:3; 1 తిమోతి 4:1,3,4; 2 తిమోతి 3:5; 4:3,4; 2 పేతురు 3:3,4
7. సాతాను సంబంధమైన కార్యక్రమములు అధికమగును - ఆది.కా॥ 6:1-4; 1 తిమోతి 4:1-3

..... తరువాయి భాగం వచ్చే సంచికలో...

"పొదుపు" అనేది ఇంటికి సుఖం - నీకు ఐశ్వర్యం ఇస్తుంది । "శుభ్రం" అనేది ఇంటికి ఆనందం - నీకు ఆరోగ్యం ఇస్తుంది

# పరిశుద్ధ గ్రంథములో ప్రత్యేక లక్షణము లు కలిగిన మనుష్యులు !

| లక్షణము | మనిషి పేరు | ప్రత్యేకత | ఆధారము |
|---|---|---|---|
| 6. ఎత్తైన మనుష్యుడు | : గొల్యాతు | - ఇతడు తొమ్మిది అడుగలకంటే ఎత్తైనవాడు. యుద్ధములో బాలుడైన దావీదుచే చంపబడెను. | - 1 సమూ॥ 17:4 |
| 7. పొట్టి మనుష్యుడు | : జక్కయ్య | - ఇతడు ప్రభువైన యేసును చూడవలెనన్న ఆశతో పొట్టివాడైనందున మేడిచెట్టు ఎక్కెను. | - లూకా 19:3,4 |
| 8. స్థూలకాయుడు | : ఎగ్లోను | - ఇతడు మోయాబు రాజు, న్యాయాధిపతియైన ఏహూదుచే చంపబడెను. | - న్యాయా॥ 3:17 |
| 9. సాత్వికుడు | : మోషే | - ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రమును ఇచ్చెను, మరియు పరిశుద్ధ గ్రంథములోని మొదటి 5 పుస్తకముల గ్రంథకర్త | - సంఖ్యా॥ 12:3 |
| 10. అతి క్రూరుడు | : మనష్షే | - ఇతడు ఇశ్రాయేలు రాజు | - 2 దిన॥ 33:1-13 |

## సూచక క్రియలు మరియు అద్భుత కార్యములు

గత సంచిక తరువాయి భాగం .......

### తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు చేసిన సూచకక్రియలు

21. ఉజ్జాపై తీర్పు - 2 సమూ॥ 6:7
22. గోడపై చేతివ్రాత - దానియేలు 5:5,25
23. యరొబాముపై తీర్పు - 2 దిన॥ 13:20
24. ఎలీసబెతు గర్భధారణ - లూకా 1:6-13, 57
25. కన్య మరియ గర్భధారణ - మత్తయి 1:18-24; లూకా 1:26-37; 2:6,7
26. సొరచెట్టును ఏర్పరచుట - యోనా 4:6
27. ఒక పురుగును ఏర్పరచుట - యోనా 4:7
28. హిజ్కియాను స్వస్థపరచుట - 2 రాజులు 20:1-11; 2 దిన॥ 32:24; యెషయా 38
29. గొప్ప మత్స్యమును నియమించుట - యోనా 1:17 - 2:10
30. ఉజ్జియాను కుష్ఠరోగముతో మొత్తుట - 2 దిన॥ 26:15-21; 2 రాజులు 15:1-8
31. వేడిమిగల తూర్పుగాలిని రప్పించుట - యోనా 4:8-10
32. ఏలీయాను కాకుల ద్వారా పోషించుట - 1 రాజులు 17:2-6
33. ప్రకృతి ద్వారా ఏలీయాతో మాట్లాడుట - 1 రాజులు 19:9-18
34. సముద్రముపై గొప్ప తుఫానును రేపుట - యోనా 1:1-16
35. ఏలీయాను పరలోకమునకు తీసికొనిపోవుట - 2 రాజులు 2:9-11
36. తూర్పు దిక్కున ఉదయించిన నక్షత్రము - మత్తయి 2:1-10
37. దేవునికి అవిధేయుడైన ఒక దైవజనునిపై తీర్పు - 1 రాజులు 13:1-24
38. దావీదు చేసిన పాపమువలన ఇశ్రాయేలీయులపై తీర్పు - 2 సమూ॥ 24:10-16
39. ఏలీషా యెముకలకు తగిలి ఒక చనిపోయినవాని దేహము తిరిగి బ్రతుకుట - 2 రాజులు 13:21
40. యేసు రూపాంతరము - మత్తయి 17:1-13; మార్కు 9:1-13; లూకా 9:28-36; 2 పేతురు 1:16-18

........ మరిన్ని వచ్చే సంచికలో ..............


నా(దేవుని) మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థములు భుజించుడి - యెషయా 55:2

**అల్ఫా ఓమెగా**

**కేటరింగ్ & కుకింగ్**

అతి తక్కువ ధరకు కేటరింగ్ చేయబడును

ప్రొ॥ ఎఫ్రాయిమ్ సెల్: 9704569906

డో.నెం: 23-8 27, సింహగిరి కాలని, గాజువాక -26


## సువార్త అందని ప్రాంతాలు చెప్పండి!

మీకు తెలిసిన లేదా మీరున్న ప్రాంతములో ఇంత వరకు సువార్త ప్రకటించబడకపోయినా లేదా సువార్త ప్రకటించాల్సిన అవసరమున్నా మాకు తెలియజేయండి చాలు. మేము టీమ్‌తో వచ్చి సువార్త ప్రకటిస్తాము.

**గమనిక :-**

వివరములకు :- 9440930833, 8499813383.

## తక్కువ ధరలో సువార్త పత్రికలు

మీ సంఘ అడ్రసుతో ప్రింట్ చేసి ఇస్తాము. (మినిమం 5వేలు కాపీలు చేయించుకోవాలి). వంద పత్రికల నుంచి లభ్యం. మీ చర్చి లేదా పరిచర్య, స్టాంప్ వేసుకునే వెసులుబాటుతో...

**గమనిక** :- మీరు నిజముగా నశించిపోతున్న ఆత్మలపట్ల భారం కలిగి, సువార్త పత్రికలు కొనుక్కునే పరిస్థితి లేకపోతే మీకు పత్రికలు పూర్తిగా ఉచితము.

(మోసపోకుడి దేవుడు వెక్కిరింపబడుడు).

వివరములకు సంప్రదించండి :-
హెవెన్ వే బైబిల్ హౌస్ లేదా జె.సి.హోమ్


మీకు చదువు విషయంలో ఏ అర్హత లేకపోయిన 7 సం॥ల సేవా అనుభవం కలిగిఉంటే మాయొద్ద B.Th sp ని 12 సం॥ల సేవా అనుభవం కలిగినచో B.D. spని మీఇంటి వద్దనుండే చదువుకొని సర్టిఫికేట్ సంపాదించుకొనండి

ఉద్యోగస్తులకు సుభవార్త కరెస్పాండెన్స్ కోర్స్ ద్వారా మీరు మీ ఇంటి వద్దనుండే వాక్యములోనున్న నిరూపించబడి నిర్ధారణచేయబడిన సత్యములను నేర్చుకొనుటతోపాటుగా బైబిల్ డిగ్రీలను కూడ సంపాదించుకొనవచ్చును

అంతర్జాతీయ విలువలతోకూడిన యూనివర్సిటీ వారి ఆమోదపు సర్టిఫికేట్‌ను పొందుకొనగలరు

| Our Specialization Courses | ప్రతీ కోర్స్‌లోను మా పరిశోధనలు | క్లాసస్ జరుగు పద్ధతులు |
|---|---|---|
| 1. Bachelor of Theology | 1. బైబిల్ లో సమస్యాత్మక విషయాలపై | 1. కరెస్పాండెన్స్ కోర్స్‌లు |
| 2. Bachelor of Divinity | 2. డినామినేషన్స్ సిద్ధాంతాలపై | 2. కాలేజ్‌లో రెగ్యులర్ తరగతులు |
| 3. Mastor of Divinity | 3. తప్పడు సిద్ధాంతాల ప్రమాదాలపై | 3. వారమునకు ఒక్క రోజు తరగతులు |
| 4. Mastor of Theology | 4. నూతనముగా కనిపెట్టే మర్మాలపై | |
| 5. Biblical Ph.D | | |

అన్ని కోర్స్‌లకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

వాక్యములోనున్న సత్యాల పరిశోధనలో రాజీపడని, రాజీలేని బోధలకొరకు ఆశక్తి గలవారు మా ఫోన్ నెంబర్లద్వారా మమ్ములను వెంటనే సంప్రదించండి




BIBLE DOCTRINES RESEARCH COLLEGE

Regd No: 106/2011

Affiliated by UNITED THEOLOGICAL RESEARCH UNIVERSITY, – Hyderabad.

UTRU has approved an accredited by International Christian Education Association - USA

Contact us:7794944197, 9505526710, New Karasa Main Road, Visakhapatnam, A.P. INDIA

## ఆర్. సి. యఫ్. ద్వారా బెస్ట్ విషెస్

మీ కుటుంబికులకు
స్నేహితులకు, శ్రేయోభిలాషులకు
పుట్టిన రోజు, పెండ్లిరోజు
వార్షికోత్సవం, పదవీ విరమణ
విదేశీయానం
ఇంకా ఇతర శుభాకాంక్షలు
తెలియజేయుటకు
సంప్రదించండి:
సెల్: 9396235152


ఈ స్థలమందు చేయబడు ప్రార్థనపై ఆయన (యేసు) కనుదృష్టి నిలిచియుండును.

# బేతేల్ ప్రేయర్ మందిర్ (చర్చ్)
# BETHEL PRAYER MANDIR (CHURCH)

**ఆరాధన వేళలు**

శుక్రవారం : ఉ|| 10 గం||లకు - స్త్రీల ఉపవాస ప్రార్థన
ప్రతీ ఆదివారం :
ఉ|| 7 గం||లకు - సండేస్కూల్
ఉ|| 8 గం||లకు - ఆరాధన
సా|| 4 గం||లకు - యవ్వనస్థుల కూడిక

మీప్రార్థనా అవసరతల కొరకు దైవజనులను సంప్రదించండి
9396235152



ప్రతి నెలా మొదటి ఆదివారం ప్రభురాత్రి భోజన కార్యక్రమము.
ప్రతి నెలా ఆఖరి రోజు రాత్రి 9 గం||లకు ఆల్‌నైట్ ప్రేయర్

సంఘకాపరి
పాస్టర్. జీవన్

## ప్రార్థించండి! Please PRAY! ప్లీజ్

**బేతేల్ ప్రేయర్ మందిర్ (చర్చి)**
యొక్క అవసరతలు కొరకు ప్రార్థించండి
✦ నూతన ఆత్మల నింపుదల
✦ సౌండ్ సిస్టమ్
✦ మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ (కీబోర్డ్, జాజ్, పేడ్స్, గిటార్ మొ||)
✦ మేట్స్, చైర్స్, ప్రొజెక్టర్ & జనరేటర్ కొరకు మీ అనుదిన వ్యక్తిగత ప్రార్థనలో జ్ఞాపకము చేసుకోగలరని మనవి.






జాషువా కు జన్మదిన శుభాకాంక్షలు
కుటుంబ సభ్యులు

ఈ పత్రికను FACEBOOK లో కూడా చదువవచ్చు
FACEBOOK ID : navajeevankumar

## ఆల్‌నైట్ ప్రేయర్ లో అద్భుతాలు

ప్రతి నెలా ఆఖరి రోజు దైవాభిషేకముతో నింపబడిన స్వస్థత, ప్రవచన, వివేచన వరములు కలిగిన దైవజనులు దైవ వర్తమానముతో పాటు దేవుని అద్భుత కార్యాలను జరిగిస్తారు.
రండి కలిసి దేవుని మహిమను, అనుభవించి, దైవస్వస్థతలు పొందుదాం.

ఫిబ్రవరి 28 (శని)
రా|| 9 గం||ల నుండి 1 గం|| వరకు

## స్త్రీల ఐక్య ఉపవాస ప్రార్థన

ఫిబ్రవరి 14 (శని)
ఉ|| 10 గం||ల నుండి 3 గం|| వరకు
సాక్ష్యము మరియు దైవ వర్తమానం
సిస్టర్ జ్ఞానలత గారు
గాజువాక
రండి కలిసి దేవుని మహిమను, అనుభవించి, దైవస్వస్థతలు పొందుదాం.

**స్థలం :- బేతేల్ ప్రేయర్ మందిర్ (చర్చ్)**
మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, A.K.C కాలని,
చర్చి రోడ్, మల్కాపురం, విశాఖపట్నం - 11.
సెల్: 9396235152.

"వివాహం అన్ని విషయములలో ఘనమైనది గాను..." -హెబ్రీ 13:4

## వివాహ రిజిస్టర్ గా

ఈ ఘనమైన కార్యాన్ని సీనియర్ దైవజనులు ఆశీర్వాదకరముగా జరిగిస్తారు.
సంప్రదించదలచిన వారు : 9618314606, 7095733500
E-mail : pastorsudhakumari@yahoo.co.in



Bishop. E. SUDHAKAR RAO
Founder & President : E.G.F.M.
State Convenor : O.M.India
State Vice-President : A.I.C.C
National Council Member Human Rights
Ex-President & Founder: P.E.F



# RAJ
SOUNDS, MIC & LIGHTING

మా వద్ద
✦ మ్యూజిక్ టీమ్
✦ గాస్పల్ సింగర్స్
✦ సౌండ్ సిస్టమ్ సౌకర్యం కలదు

బ్రదర్. డేవిడ్ రాజు
9948855577
9618855577

Kanithi Road, Near. Ratna vari vantillu, Gajuwaka, Visakhapatnam-26

## సువార్త కూడికలకు సులువైన 7 గం||బ్యాకప్ వచ్చే మెగా సౌండ్ సిస్టమ్

ఒక్కసారి కొంటే జీవితాంతం వాడుకోవచ్చు

సేవకులకు అందుబాటులో సువార్త సాధనం. ఒక సారి చార్జింగ్ పెడితే సునాయాసంగా 7గం||లు వినియోగించుకోగలిగే విధంగా రూపొందించబడినదే ఈ మెగా సౌండ్ సిస్టమ్.

**దీని ప్రత్యేకతలు**

- ఒక కార్డ్ లెస్ మైక్ సెట్ ఉచితం
- మెమొరి కార్డ్ & పెన్ డ్రైవ్ ప్లేయర్
- లాప్ టాప్ ఇన్‌పుట్
- 2 వైర్ మైక్స్
- ఒకే సారి మూడు మైకులు వాడుకోవచ్చు
- యల్.ఈ.డి. ల్యాంప్ వాడుకోవచ్చు




సెల్: 9542786220, 7842492447

నీ కాళ్ళు, చేతులు అలాగే నీ అవయవాలన్నీ బాగా వున్నప్పుడే ఆయన పని చేయుటకు పూనుకో! చెడి(చని)పోయాక ఏమి చెయ్యలేవని గుర్తించుకో.

RNI -AP TEL/2013/48347



# యాజకులు వేరే ఇంకా ఉన్నారా ?

*గత సంచిక తరువాయి ...*

ఈ విషయాన్ని మనం ఒకసారి పరిశీలించక తప్పదు. యాజకులు చాలా మంది ఉన్నారు. భక్తి సంబంధం గా కాని ఇతర విధనాల ద్వారా కాని, అనగా దేవుని ప్రజలకు లేదా అన్యులకు ఎవరికైనా యాజకులు ఉన్నట్లు మనం వాక్యం ద్వారా గుర్తించగలము.

1. ఓను యొక్క యాజకుడు (యోసేపు భార్యకు తండ్రి) **ఆది॥ 41:45**

2. ద్యుపతి యొక్క పూజారి (యాజకుడు) బలులిచ్చువాడు. **అపో.కార్య॥ 14:13**

వీరంతా అన్యులుగా నుండి ప్రజల కొరకు బలులు ఇచ్చువారుగా ఉన్నారని లేఖనం వెల్లడి చేస్తుంది. అనగా అన్యులలో వేరొక దేవతలకు కూడా యాజకులు ఉన్నారని తెలుస్తుంది. దేవుని ప్రజలలో యాజకులు ఏ విధంగా ఉన్నారో ఒకసారి పరిశీలిద్దాం...

**☛ మొదటిగా యాజకత్వం వ్యక్తిగతంగా మొదలైనది :** తన దేవుని మహిమపరచుటకు మరియు బలులు అర్పించుటకు మానవుడు తనకు తానె బలులు ఇచ్చినట్లుగా ఉన్నది.

1. **ఆది॥ 45:3,5** లో కయీను, హేబేలు అను ఇద్దరు దేవునికి అర్పణలు, బలులు ఇచ్చినట్లుగా మనం చూడగలము. ఈ విధంగా ప్రజలు చాలా కాలం తమ వ్యక్తిగతంగానే బలులు ఇస్తూ వచ్చారని మనం విశ్వసించవచ్చును.

2. **ఆది॥ 12:7 / 13:18** లో (అబ్రహాము), **యోబు 1:5** లో యోబు, కుటుంబములలో యజమానులుగా తమ కుటుంబాల కొరకు, బలులు ఇచ్చినట్లుగా మనము చూడగలము.

3. **నిర్గమ॥ 28:1** లో దేవుడు మోషేతో నాకు యాజకులుగా కొందరిని ప్రత్యేకపరచుమని చెప్పి అహరోనును అతని కుమారులను కోరుకొన్నాడు. అయితే, యాజకునికి నియమ నిబంధనలు మరియు కొన్ని నిర్ధిష్ట ప్రమాణాలు దేవుడు ఏర్పరచినట్లుగా మనము **లేవియ॥ 21:16** నుండి చూడగలము. ఇది నెమ్మదిగా అహరోను వంశీకులకు మాత్రమే ఇవ్వబడినది.

**☛ అయితే నేడు ఈ యాజకుడు ఉన్నాడా ?**

ఈ విషయం చాలా ఆసక్తికరమైనది. ఎందుకనగా, నేడు చాలా మంది తమ తమ ఆత్మీయ ప్రయాణాలలో సత్యం తెలుసుకొనకుండానే ప్రయాణం చేస్తున్నారు. **యోహాను 14:6** **"నేనే మార్గమును, సత్యమును, జీవమునైయున్నాను; నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు"** అని ప్రభువైన క్రీస్తు బహు స్పష్టంగా వెల్లడిచేశారు. దీని అర్థం ఏమిటి? యాజకత్వము తీసివేయబడినది అనే కదా అర్థం. **మరి యాజకుని పనులు ఎవరు చేస్తారు ?** ఈ ప్రశ్నార్థకమైన విషయానికి జవాబు యేసు క్రీస్తు కలిగియున్నాడు. ఆ యాజకుడు నిత్యం చేస్తున్న పనుల ద్వారా మానవునికి దేవుడు ఇవ్వగోరిన దానిని యాజకుడు సంపూర్ణముగా మానవునికి అందించుటకు తండ్రియైన దేవుడు తన ప్రణాళికలో యేసుక్రీస్తుగా ఈ లోకానికి వచ్చాడని వాక్యం వివరిస్తుంది. మానవునికి దేవునికి మధ్య గోడలు ఉండకూడదని దేవుని కుమారుడే యాజకుడుగా దిగివచ్చాడని మనం విశ్వసిస్తున్నాము.

**☛ యేసుక్రీస్తు యాజకునిగా వచ్చాడని వాక్యం సెలవిచ్చిందా ?**

అవును, ఇది వాస్తవం. మానవునికి యాజకునిగా యేసుక్రీస్తు పంపబడ్డాడని వ్రాయబడి ఉన్నది. **హెబ్రీ॥ 5:9** **"ఆ ప్రకారమే నీవు నిరంతరము మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన యాజకుడవై యున్నావు"** అని వ్రాయబడియున్నది. మరియు "ఆయన సంపూర్ణ సిద్ధి పొందినవాడై మెల్కీసెదెకు క్రమములో చేరిన ప్రధాన యాజకుడని దేవుని చేత పిలువబడి, తనకు విధేయులైన వారికి నిత్యరక్షణ అందించుటకు కారకుడాయెను.

**☛ నిత్యరక్షణకు ఏ విధంగా కారకుడయ్యాడు ?**

**హెబ్రీ॥ 6:20** మనకంటె ముందుగా మన పక్షముగా ఆ తెరలో ప్రవేశించెను.

**హెబ్రీ॥ 8:2** "మనకు అట్టి ప్రధాన యాజకుడు ఒకడున్నాడు. ఆయన పరిశుద్ధాలయమునకు, అనగా మనుష్యుడు కాక ప్రభువే స్థాపించిన నిజమైన గుడారమునకు పరిచారకుడై యుండి పరలోకమందు మహామహు ని సింహాసనమునకు కుడిపార్శ్వమున ఆసీనుడాయెను".

**☛ ఈయన ఎటువంటివాడు ?**

ఈయన మనము చూసిన మానవ యాజకుని బలహీనతలు కలిగినవాడు కాడు. **హెబ్రీ॥ 7:26** నందు పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడును, ఆకాశ మండలముకంటె మిక్కిలి హెచ్చయిన వాడునైన యిట్టి ప్రధానయాజకుడు మనకు సరిపోయినవాడు.

**- పాస్టర్ రాజా బాబు,** డైరెక్టర్ **గ్రేస్ గాస్పల్ టి.వి.ఛానల్,** మచిలీపట్నం.

తరువాయి భాగం వచ్చే సంచికలో...


ఈ పత్రికను FACEBOOK లో కూడా చదువవచ్చు
FACEBOOK ID : navajeevankumar

"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి"
మంత్లి న్యూస్ పేపర్
"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి" అనే
ఈ మంత్లి న్యూస్ పేపర్
మీకు నచ్చితే! నచ్చినవి – అందరికి చెప్పండి,
నచ్చకపోతే! నచ్చనివి – మాకే చెప్పండి.
ఈ పత్రిక ప్రతి నెల పోస్టు ద్వారా పొందవచ్చు.
ఈ పత్రిక పొందుకొనుటకు....
ఎస్.ఎమ్.ఎస్ : 9396235152, ఫోన్ : 9542786220,
ఈ మెయిల్ : rcf2011mnm@gmail.com,
ఫేస్‌బుక్ : nava jeevan kumar,
అతి త్వరలో వెబ్‌సైట్ ద్వారా కూడా పొందవచ్చు
ఈ పత్రికను పొందగోనువారు సంవత్సరానికి కేవలం రూ.200/- మాత్రము చెల్లిస్తే చాలు.
అది కూడా పేపర్ ఖర్చు పోగా మిగిలినది జె.సి.హోమ్‌లో అనాధ పిల్లల పోషణార్థమై ఖర్చు చేయబడుతుంది.
Online A/c : 30612852471, S.Nageswara Rao, S.B.I., B.H.P.V. Branch, VSP.
HEAD OFFICE : # 8-11-23, Beside Latha Hospital, Old Gajuwaka, Visakhapatnam-26, AP.
BRANCH OFFICE : P.O.Box No : 1130, Malkapuram, VSP-11.

కాపరి (పాస్టర్) కావలెను

తెలుగు మరియు హిందీ భాషల్లో వాక్యమును బోధించగలిగి, సంఘాన్ని నడిపించగలిగే సేవా అనుభవము మరియు నశించిపోతున్న ఆత్మల పట్ల భారం కలిగిన సేవకుడు (పాస్టర్) కావలెను.
వివరములకు సంప్రదించండి : 9848944956


పరిచర్యా శక్తి గలవారికి
అవకాశం
మీరు క్రీస్తును ఎరిగినవారైయుండి దేవుని పరిచర్యలో వాడబడాలనే ఆశక్తి కల్గి, దేవుని కొరకు ఏదో ఒకటి చేయాలనే ఆశ కల్గిన వారైతే
ఇప్పుడే కాల్ చేయండి -
మీ ఆశకు తగిన పరిచర్యలో
మీకు అవకాశం కల్పిస్తాము.
Cell : 9396235152, 9542786220


పరీక్షలు మీ కోసం
మీ కోసం మేము
రానున్న మార్చిలో 1 నుంచి 10వ తరగతి, ఇంటర్, పాలిటెక్నిక్, డిగ్రీ మరియు ఇంజినీరింగ్ చదువులలో సంవత్సరమంతా చదివి ఫైనల్ పరీక్షలు వ్రాయుటకు సిద్ధపడుచున్న మీ కొరకు ఒక గొప్ప ప్రణాళిక
పరీక్షలు అంటే కొంత మందికి భయము, ఆందోళన, జ్వరం, విరేచనాలు వంటివి కలుగడం సహజం – అయితే అవి ఇవి కలుగకుండా, మీరు ధైర్యముగా పరీక్షలు వ్రాసి, ఆ పరీక్షలలో గొప్ప విజయము పొందుటకు మేము సహాయపడగలము. గమనిక : స్లిప్‌లు అందించుట కాదు.
మా సహాయం కొరకు సంప్రదించండి : 9542786220, 9966353664

బేతేల్ ప్రేయర్ మందిర్ వారు నిర్వహించు
మల్కాపురం పోలిస్ స్టేషన్ వెనుక, చర్చ్ రోడ్, రాజీవ్ కాలని, మల్కాపురం, విశాఖపట్టణం.
నరకము నుంచి తప్పించుకొనే
రక్షణ సువార్త పండుగలు
తేది : 14,15 ఫిబ్రవరి 2015
శని ఆది
సమయం : సా॥ 5:30 గం॥లకు
స్థలం కమ్యూనిటీ హాల్ ఎదురుగా
ఎ.కె.సి.కాలని, మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక

ప్రసంగికులు
పాస్టర్. జీవన్
బేతేల్ ప్రేయర్ మందిర్, సంఘకాపరి

ప్రసంగికులు
పాస్టర్. M. రాజు
యూత్ రివైవల్ ఫైర్ మినిస్ట్రీస్, విశాఖపట్నం
ప్రేమతో ఆహ్వానించువారు : యంగ్ రివైవల్స్ - 9542786220, 9966353664
సహ నిర్వాహకులు : యూత్ రివైవల్ ఫైర్ మినిస్ట్రీస్ - 9949101020


దేవుని పనిలో నీవు నమ్మకముగా ఉంటే - ఆయన నీ పనిని అంతే నమ్మకముగా చేస్తారు

*Printed, Published, Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital , Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Ph : 9396235152. Printing : SRI NEW TEC PRINT NEEDS.*